స్టీలుగిన్నెలు!
స్టీలుగిన్నెలు!!
పాత బట్టలకి
స్టీలుగిన్నెలు!!

బి. శ్రీనివాస ప్రసాద్ కథ

# రివర్స్ గేర్

"పాతబట్టలకు — స్టీల్ సామాన్"

ఈ కేక వింటే ఆ వీధిలోని మగవాళ్ళందరూ పాంటుమీద పాంటు, షర్టుమీద షర్టు వేసుకుని తమ భార్యల కళ్ళముందునుంచీ తమ బట్టలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తారు. మరికొందరు ఒంటిపైనుంచి కూడా లాక్కొనవచ్చునేమోననే ముందు జాగ్రత్తతో తమ బట్టలను మంచాలు, బీరువాలు, పెట్టెలు, సోఫా కం బెడ్‌లు లాంటి వాటి చాటున దాచిపెడుతూ వుంటారు.

ఇంతజేసీ తమ ప్రయత్నాలు విఫలమైతే స్టీల్ సామానువాడి కోసం వీధికొసన మాటువేసి తమ భార్య కొన్న సామానుకు రెట్టింపు సొమ్మిచ్చి తమ బట్టలను వెనుకకు తెచ్చుకుంటూ వుంటారు.

కానీ రామారావ్ ఆ కేక విని కూడా ఏ మాత్రం చలించక పోవడం చూసి ఆశ్చర్యపోయాడు అతని మిత్రుడు భీమారావ్. మాటలలో పడి ఆ కేకను విని వుండడనే ఉద్దేశంతో ముందుకు వంగి మెల్లగా "గురూ స్టీల్ సామానులోడు" అంటూ హెచ్చరించాడు.

"అయితే" అన్నాడు రామారావు నిర్లక్ష్యంగా.

"చచ్చావ్! ముందు బట్టలన్నీ గబగబా దాచెయ్. పాడుముండా కొడుకులు మన ప్రాణాలకు దాపురించారు. వందలు పోసికొన్న బట్టలు పొట్టన పెట్టుకుపోవడానికి"

"నాకలాంటి భయాలేవీ లేవోయ్" అన్నాడు రామారావు తాపీగా.

భీమారావు రామారావు వంక అయోమయంగా మరికొంత ఆందోళనగా



చూశాడు.

ఇంతలో రామారావు భార్య రామలక్ష్మి వంటింటిలోంచి ''ఏమండోయ్! ఆ స్టీల్ సామానులోడిని కాస్త కేకేయండి'' అని కేకేసింది.

'రామలక్ష్మికి చెముడై వుంటుంది. అందుకే ఆ కేక వినిపించలేదనే ధీమాలో ఉన్నాడు రామారావు. అనుకొంటున్న రా

మారావుకు రామలక్ష్మి కేక గుండె జల్లుమనిపించింది. తనకళ్ళముందే రామారావు నగ్న రూపం దాల్చి బాధతో చిందులు వేస్తున్న అనుభూతి కలిగింది. అంతటితో ఆగక రామలక్ష్మి తన ఒంటిమీది బట్టలవంక ఆశగా చూస్తున్న భావన కలిగింది.

"ఓ నిమిషం కూర్చోవోయ్. ఆ స్టీల్ సామానులోడిని కాస్త పిలిచొస్తాను" అంటూ లేచిన రామారావును చూసి గాభరాపడ్డాడు అతను. రామారావు ధీమా అతనిలో అనుమానాన్ని రేపింది.

అతని అనుమానమేమిటంటే 'కొంపదీసి ఈ రామారావుగాడు, అతని భార్యతో కలిసి బలవంతంగా తన ఒంటిపైనున్న బట్టలను లాక్కుని వాటితో స్టీల్ సామాను కొనవచ్చునేమోనని'

అందుకే గబుక్కున లేచి 'నేనొస్తా గురూ' అన్నాడు రామారావుతో.

"డొక్క చీరుతాను — కూచోమన్నానా" గదమాయించాడు రామారావు.

భీమారావు బిక్కుబిక్కున కూర్చుని కతిక్కున కళ్ళు మూసుకుని — నగ్నత్వాన్ని చేతులతో కప్పుకుంటూ వీధుల వెంట పరుగులు తీస్తున్నట్లు ఊహించుకోసాగాడు.

రామారావు వెలుపలికి వెళ్ళి "ఓయ్ స్టీల్ సామానబ్బాయ్ ఇలా రా" అని వాడిని కేకవేసి పిలిచాడు.

సాధారణంగా తనను పిలిచేది ఆడవాళ్ళే కావడంవల్ల వాడు రామారావు వంక అనుమానంగా చూస్తూ లోపలకు వచ్చాడు.

"ఏమేవ్ స్టీల్ సామాన్లోడు వచ్చాడు" పెద్దగా కేకపెట్టాడు రామారావు.

"ఆ వస్తున్నాను" ఒంటింట్లోంచి బదులు కేక వినిపించింది.

తన ఒంటిమీద ఉన్న బట్టలను గట్టిగా పట్టుకుని భయంభయంగా చూడసాగాడు భీమారావు.

ఇంతలో రామలక్ష్మి చేత్తో ముట్టుకోను కూడా అసహ్యంగావున్న పాతపీలికలు కొన్నింటిని కర్రపుల్లతో పట్టుకొని ఇవతలకు



## ఎత్తు

ఎత్తులో పెరుగుదల మనిషికి 20 లేక 22 సంవత్సరాలవరకే ఉంటుంది. ముప్ఫయి సంవత్సరాలు లేక అంతకు ఎక్కువ వయస్సు ఉంటే ఎత్తు కొంచెం ఇంతకు మునుపు మీరున్న ఎత్తుకన్నా తగ్గి ఉంటారు అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భయపడకండి ఎత్తులో తరుగుదల సంవత్సరానికి కేవలం 0.00007 అంగుళాలు మాత్రమే. అయితే మరో 20 సంవత్సరాలలో అంగుళం ఎత్తు తగ్గిపోతారట. ఇలా అయితే మీలో ఎవరయినా కేవలం అంగుళం ఎత్తే ఉన్నవాళ్ళు 50 సంవత్సరాల వయసు వచ్చేసరికి అస్సలు కనబడనంత చిన్నగా అయిపోతారేమో!!!

డా. పాణి (గోరంట్ల)



వచ్చింది.

''వాటిని తరువాత పారెయ్యవచ్చు. ముందు నా పని చూడండమ్మా'' అన్నాడు వాడు. రామారావు, భీమారావు ఒంటిపైను న్న బట్టలవంక ఆశగా చూస్తూ.

''ఇవేనోయ్ ! నీకేయాల్సిన బట్టలు'' అంది రామలక్ష్మి వాడితో.

వాడు ముందు నివ్వెరబోయి రెండు

మూడు గుటకలు మింగి తరువాత కోపంగా నిల్చుని రామారావుతో ''బుట్టెత్తండి సార్'' అన్నాడు.

రామలక్ష్మి మరింత కోపంగా 'జానీ' అని కేక పెట్టింది. ఆమె కేక విని ఎద్దులాంటి కుక్క ఒకటి పరుగునవచ్చి స్టీల్ సామాను లోడి ముందు కూర్చుని తన వాడి కోరలను వాడికి చూపుతూ 'గుర్‌ర్‌ర్' మంది.

వాడు దానిని చూసి భయంతో బిగుసుకుపోయాడు. రామలక్ష్మి తనకు నచ్చిన స్టీల్‌సామాన్లను బుట్టలోంచి ఏరుకుంది.

తన పని పూర్తయ్యాక ''ఇక బుట్టెత్తండి పోతాడు'' అంది. రామారావు బుట్టను పైకెత్తి వాడి నెత్తిమీదుంచాడు. వాడు కుక్కవంక చూస్తూ భయంభయంగా రోడ్డెక్కాడు.

అక్కడే పడివున్న పాత పేలికలను చూసి రామలక్ష్మి రామారావుతో అంది ''ఏవండి పాపం వాడు బట్టలు తీసుకుపోవడం మరిచిపోయాడండి'' అని.

''ఉండు. అయితే పిలుస్తాను'' అంటూ వెలుపలకు నడిచి ''ఓయ్! స్టీల్ సామాన్లబ్బాయ్'' అని కేకేశాడు.

ఆ కేక విని వాడు



పరుగందుకున్నాడు.

ఇదంతా ఆశ్చర్యంగా చూస్తూండిపోయిన భీమారావు రామలక్ష్మితో ''ఉంచమ్మా! అవి మరోసారి పనికివస్తాయి'' అన్నాడు.

*